APTEL/26A5612

# తెలుగు స్వరం

సామాన్యుడి గుండె చప్పుడు — తెలుగు దినపత్రిక

అనంతపురం | బుధవారం 7 అక్టోబర్ 2026 | సంపుటి : 1 | సంచిక : 99 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | పేజీలు : 8 | వెల : 2/-

## 'స్త్రీశక్తి పథకానికి అపూర్వ ఆదరణ




- ఏపీలో 'స్త్రీశక్తి' స్కీమ్ మరో రికార్డ్
- 100 కోట్లు దాటిన ఉచిత ప్రయాణాలు
- రాష్ట్రంలో స్త్రీశక్తి పథకం విజయవంతంగా అమలవుతోంది
- గతేడాది ఆగస్ట్ 15న దీన్ని ప్రారంభించారు
- తాజాగా 100 కోట్లకు పైగా మహిళా ఉచిత ప్రయాణాలు దాటి సరికొత్త మైలురాయిని చేరుకుంది.

## విపక్షాల 'సేవ్ డెమొక్రసీ' పాదయాత్ర

- ఈసీ కార్యాలయం ముట్టడికి ఇండీ కూటమి ఎంపీల పిలుపు
- పలు ప్రాంతాల్లో ఇంటర్నెట్, మొబైల్ డేటా బంద్
- పలువురు కాంగ్రెస్ నేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాల్సిందే: రాహుల్ గాంధీ
- సేవ్ డెమోక్రసీ పేరుతో దిల్లీలో విపక్ష ఎంపీల ర్యాలీ
- సీఈసీ పదవికి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్

రోడ్డుపై బైఠాయించిన ఎంపీలు- రాహుల్, ప్రియాంక అరెస్ట్





## భారత వాయుసేన నూతన చీఫ్‌గా ఎయిర్ మార్షల్ అశుతోష్ దీక్షిత్

- భారత వైమానికదళం కొత్త అధిపతిగా అశుతోష్ దీక్షిత్
- వైమానికదళంలో 4 దశాబ్దాలుగా అశుతోష్ దీక్షిత్ సేవలు
- అక్టోబర్ 31 బాధ్యతలు స్వీకరణ

## స్థానిక సమరానికి కూటమి సిద్ధం

- సీఎం చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ భేటీ
- స్థానాల సర్దుబాటుపై చర్చ
- స్థానిక ఎన్నికలకు సమాయత్తంగా సీఎం చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ భేటీ
- ఇప్పటికే జిల్లా, నియోజకవర్గ స్థాయిల్లో టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు పలుదఫాలుగా సమావేశమై సమన్వయంపై చర్చించారు.
- రాష్ట్రస్థాయి నిర్ణయాల దిశగా తీసుకెళ్లడంపైనే చంద్రబాబు-పవన్ ప్రధానంగా దృష్టి సారించినట్లు సమాచారం.
- సీట్ల సర్దుబాటు, కూటమి బలాబలాలు, క్షేత్రస్థాయి సమన్వయంపై చర్చ



**అమరావతి**

స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన ఆశిస్తున్న స్థానాల జాబితాను ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందచేసినట్లు సమాచారం. స్థానిక ఎన్నికల వేడి పెరుగుతున్న వేళ కూటమి సమన్వయానికి చంద్రబాబు, పవన్‌కల్యాణ్ కీలక అడుగు వేశారు. సీట్ల సర్దుబాటు నుంచి బీసీ రిజర్వేషన్ల వరకు మూడు పార్టీల మధ్య సమన్వయం, క్షేత్రస్థాయి బలాబలాలపై ఇద్దరు నేతలు దాదాపు రెండు గంటల పాటు వన్ టు వన్‌గా చర్చించారు. ఈ భేటీకి కొనసాగింపుగా రాష్ట్రస్థాయి సమన్వయ సమావేశాలకు రంగం సిద్ధమవుతోంది. స్థానిక ఎన్నికల షెడ్యూల్ కంటే ముందే కూటమి వ్యూహం, స్థానాల పంపకం, సమన్వయ యంత్రాంగాన్ని ఒక కొలిక్కి తీసుకురావడమే లక్ష్యంగా ఇద్దరి అధినేతల భేటీ సాగింది. స్థానిక సమరానికి కూటమి సిద్ధమవుతున్న వేళ అమరావతిలో చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌ల అంతర్గత భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. తమ నివాసానికి వచ్చిన పవన్ కల్యాణ్‌కు టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ ఎదురెళ్లి స్వాగతం పలికారు. సమావేశం అనంతరం ముఖ్యమంత్రి - మిగతా3లో

## మోదీ, షా, సీఈసీ ప్రజాస్వామ్యాన్ని హైజాక్ చేశారు



- వారు చేసింది దేశద్రోహమే: రాహుల్ గాంధీ
- మోదీ, షా, భగవత్, సీఈసీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు
- వీరు ప్రజాస్వామ్యాన్ని నాశనం చేశారని మండిపాటు
- లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలతో మాట్లాడటానికి ఈసీకి ఉన్న అభ్యంతరం ఏంటని ప్రశ్నించిన రాహుల్?

## ప్రపంచ మార్కెట్‌కు డ్వాక్రా ఉత్పత్తులు



- ఈనెల 15 నుంచి స్వయం ఏపీ బ్రాండ్ అమ్మకాలు
- డ్వాక్రా మహిళలు తయారుచేసే ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్‌కు చేరాలి
- స్త్రీనిధి ద్వారా ఇప్పటికే 4.73 లక్షల మంది మహిళలకు 4,800 కోట్ల రుణాలు
- ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్న రాష్ట్రపతి
- స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థికంగా బలోపేతం అయ్యేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

**అమరావతి**

డ్వాక్రా మహిళలు తయారుచేసే ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్‌కు చేరాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. ఇందుకు గ్రామం నుంచి గ్లోబల్ మార్కెట్ వరకు అవకాశాలు కల్పించాలని సూచించారు. ఉత్పత్తులకు ఒకే బ్రాండ్, నాణ్యతాప్రమాణాలు, ఆధునిక ప్యాకేజింగ్, ఈ-కామర్స్, సిగ్నేచర్ స్టోర్లు, మార్కెటింగ్ వ్యవస్థను అనుసంధానం చేస్తూ 'స్వయం ఏపీ' బ్రాండ్‌ను తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. ఈ నెల 15 నుంచి విజయవాడలో నిర్వహించనున్న జాతీయ సరస్ - మిగతా3లో



## ప్రభుత్వ అధినేతగా 25ఏళ్లు

- మోదీని ప్రశంసించిన కేబినెట్
- కీలక ప్రతిపాదనలకు ఆమోదం
- 'దేశమే ప్రథమం, పౌరుడే తొలి ప్రాధాన్యం' అనే సూత్రంతో ముందుకు వెళు_న్నారని ప్రశంస
- మూడు లోక్‌సభ ఎన్నికల్లోనూ వరుసగా విజయాలు సాధించారని గుర్తు చేసిన కేబినెట్
- చిన్న, మధ్యతరహా పరిశ్రమల్లో ఈక్విటీ పెట్టుబడులు పెట్టేందుకు వీలుగా 10వేల కోట్లతో ప్రత్యేక నిధి ఏర్పాటు చేసే ప్రతిపాదనకు ఆమోద ముద్ర
- ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు

## ప్రకృతితో ప్రజలకు మంచి ఆరోగ్యం

- రూ.13 కోట్లతో 6 నగరవనాలు అభివృద్ధి
- రాష్ట్రంలో 6 నూతన నగర వనాలు ప్రారంభించిన డిప్యూటీ సీఎం పవన్
- ప్రజలు ప్రకృతికి దగ్గరైతే ఆరోగ్యం కూడా దగ్గరవుతుంది



**అమరావతి**

ప్రకృతి మనకు ఇచ్చిన అటవి సంపదను కాపాడుకునేలా, రాష్ట్రంలో బాధ్యతాయుతమైన ఎకో టూరిజంను అభివృద్ధి చేస్తున్నట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన 6 నూతన నగరవనాలను మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి ఆయన వర్చువల్?గా ప్రారంభించారు. ఇప్పటివరకు 25 నగర వనాలు రాష్ట్రంలో ఏర్పాటు చేశామన్నారు. ప్రజలకు ప్రకృతిని మరింత చేరువ చేసి, మంచి ఆరోగ్యాన్ని అందించడంలో నగర వనాలు ఉపకరిస్తాయన్నారు. ఎకో టూరిజం ద్వారా గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం పని చేస్తోందని పవన్ అన్నారు. నల్లమల నుంచి - మిగతా3లో

# తెలుగు స్వరం

సామాన్యుడి గుండె చప్పుడు

## రాయల సీమ

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా




**పెనుకొండలో అర్జీలు స్వీకరించిన మంత్రి సవిత**

**సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా - సవిత**



# జగన్ ఓర్వ లేక పోతున్నారు..!!

.... గోరంట్ల వీధుల్లో ఎటు చూసినా జనమే... అందరి నోటా అన్నపూర్ణేశ్వరి మాట.

.....తీరు మార్చుకోకుంటే... జగన్ మీ సంగతి తేలుస్తాం..!! .....జగన్ కు, వైసీపీ నాయకులకు మంత్రి సవిత హెచ్చరిక

....రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్న సీఎం చంద్రబాబు ....ఓర్వలేక పోతున్న జగన్

.....సొంత పార్టీ నాయకులనే పొట్టన పెట్టుకునె సంస్కృతి గొడ్డలి పార్టీది.....శాంతి భద్రతల విఘాతానికి, అభివృద్ధిని అడ్డుకోవాలని కుట్రలులి

....సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోనున్న సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌లి

.....సీఎం చంద్రబాబు స్ఫూర్తితో సొంత నిధులతో పేదల కడుపు నింపుతున్నాను.

.....గతంలో పెనుకొండలో సొంత నిధులతో వెయ్యి రోజుల పాటు అన్న క్యాంటీన్ నిర్వహించా.

......ఇపుడు గోరంట్లలో పేదల కడుపు నింపుతున్నాను : మంత్రి సవితలి

.....గోరంట్లలో... సొంత నిధులతో అన్న క్యాంటీన్ ప్రారంభం. ..... పాల్గొన్న....ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, నియోజకవర్గ ఇన్చార్జ్ నరసింహారావు.

.....గజ మాలలతో ఘన స్వాగతం పలికిన కూటమి శ్రేణులు.

**గోరంట్ల అక్టోబర్ 6 తెలుగు స్వరం.**

'రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా, అభివృద్ధిని అడ్డుకున్నా చూస్తూ ఊరుకోబోమని సరైన సమయంలో మీ సంగతి తేలుస్తామని' జగన్ కు, వైసీపీ నాయకులకు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత హెచ్చరించారు. రాష్ట్రంలో సంక్షేమాన్ని, అభివృద్ధిని జోడు గుర్రాల్లా కూటమి ప్రభుత్వం పరుగులు పెట్టిస్తోందన్నారు. అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి, సీఎం చంద్రబాబు పేదల కడుపు నింపుతున్నారన్నారు. ఆయన స్ఫూర్తితో గతంలో పెనుకొండలో, ఇప్పుడు గోరంట్ల లో కేంద్రంలో తన సొంత నిధులతో అన్న క్యాంటీన్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మంగళవారం శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కేంద్రంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుతో కలిసి మంత్రి సవిత అన్న క్యాంటీన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన - మిగతా3లో







# వర్షాలు సమృద్ధిగా కురవాలి..!!

## వర్షాల కోసం రాష్ట్రవ్యాప్తంగా వరుణ యాగాలు.

## రామభద్రస్వామి ఆలయంలో వరుణ యాగం నిర్వహించిన మంత్రి సవిత.



**పెనుకొండ అక్టోబర్ 6 తెలుగు జ్వరం.**

రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ పెనుకొండ రామభద్రస్వామి ఆలయంలో రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవితమ్మ వరుణ యాగాన్ని ఘనంగా నిర్వహించారు. సీఎం చంద్ర బాబు నాయుడు సంకల్పంతో రాష్ట్రవ్యాప్తం గా వరుణ యాగాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి వరుణ దేవుడిని ప్రార్థించారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండి రైతులు ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. హిందూ ధర్మం, సంప్రదాయాల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఆలయాల అభివృద్ధి, పరిరక్షణతో పాటు అర్చకుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని చెప్పారు. భక్తులకు మెరుగైన వసతులు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, సాగునీటి ప్రాజెక్టులు, నీటి భద్రతపై సీఎం - మిగతా3లో

# ప్రశాంతి నిలయం.. ప్రశాంతతకు నిలయం..!!

....పుట్టపర్తి చేరుకున్న మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే

.....ప్రశాంతి నిలయంలో సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించిన షిండే

....ప్రశాంతి నిలయంలో ప్రశాంతత లభించిందన్న మహారాష్ట్ర డిప్యూటీ సీఎం

.....ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు అభినందనీయమన్న షిండే

**పుట్టపర్తి, అక్టోబర్ 6 తెలుగు స్వరం.**





మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే మంగళవారం ప్రశాంతి నిలయాన్ని తొలిసారిగా సందర్శించి, భగవాన్ శ్రీ సత్యసాయి బాబా దివ్య పాదపద్మాలకు భక్తిశ్రద్ధలతో నివాళులు అర్పించారు. శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జే. రత్నాకర్ ఆయనకు సాదర స్వాగతం పలికి వెంట ఉన్నారు. అనంతరం భగవాన్ మహాసమాధి వద్ద హృదయపూర్వకంగా ప్రార్థనలు చేశారు. భజన మందిరంలో కొద్దిసేపు గడిపి స్వామి ఆశీస్సులు కోరుకున్నారు. సందర్శనకు గుర్తుగా సత్యసాయి బాబా చిత్రపటాన్ని రత్నాకర్ ఆయనకు ప్రేమపూర్వకంగా అందజేశారు.ప్రశాంతి నిలయంలో అడుగుపెట్టగానే ఎంతో ప్రశాంతత, మనశ్శాంతి కలిగిందని షిండే పేర్కొన్నారు. ఆశ్రమ ప్రాంగణంలో మహారాష్ట్రకు చెందిన సేవాదళ్ సభ్యులను చూసి ఆనందించారు. వారు "సాయిరామ్" అంటూ ఆత్మీయంగా అభివాదం చేశారు. ప్రస్తుతం మహారాష్ట్రకు చెందిన దాదాపు 3,500 మంది సేవాదళ్ సభ్యులు ఆశ్రమంలో, పరిసర ప్రాంతాల్లో సేవలందిస్తున్నారని తెలుసుకుని సంతోషం వ్యక్తం చేశారు. సెంట్రల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న మహోన్నత మానవతా సేవా కార్యక్రమాలను అభినందించిన షిండే, సత్యసాయి బాబా సందేశాన్ని, నిస్వార్థ సేవా మిషన్‌ను ప్రశంసించారు. బాబా బోధనలను అనుసరించడం ద్వారా సంతోషకరమైన, అర్థవంతమైన జీవితం గడపవచ్చని పేర్కొన్నారు. భగవాన్ దివ్య ఆశీస్సులు పొందేందుకు మళ్లీ మళ్లీ ప్రశాంతి నిలయాన్ని సందర్శించాలని ఉందని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

## పెనుకొండలో అర్జీలు స్వీకరించిన మంత్రి సవిత
## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా - సవిత



**పెనుకొండ అక్టోబర్ 6 తెలుగు స్వరం:** పెనుకొండ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత ప్రజల నుంచి వినతులు స్వీకరించి గ్రీవెన్స్ నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు అందించిన వినతులను మంత్రి సవిత పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తామని మంత్రి సవితమ్మ తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని, వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.

## వర్షాలు సమృద్ధిగా కురవాలి..!!

**-మొదటిపేజీ తరువాయి**

చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించారని మంత్రి పేర్కొన్నారు. రైతులకు సంక్షేమ పథకాల ద్వారా అండగా నిలుస్తున్నామని తెలిపారు. వరుణ యాగంలో పూజారులు, రైతులు, భక్తులు పాల్గొన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు కళకళలాడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు..

## ప్రపంచ మార్కెట్‌కు డ్వాక్రా ఉత్పత్తులు

**-మొదటిపేజీ తరువాయి**

మేళాను విజయవంతం చేయాలని ఆదేశించారు. సెర్ప్, మెప్మా అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థికంగా బలోపేతం అయ్యేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అవసరమైతే కార్పొరేట్ సంస్థల సహకారం తీసుకోవాలని సూచించారు. స్వయం ఉపాధి కోరుకునే మహిళలు ఫ్రాంచైజీలు ప్రారంభించినా ప్రోత్సహించాలని చెప్పారు. సంపద సృష్టికి ఉన్న అవకాశాలను గుర్తించి వ్యాపారాలుగా మలిచేలా మహిళలకు శిక్షణ ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సరస్ మేళాకు దేశం నలుమూలల నుంచి వచ్చే స్వయం సహాయక సంఘాలు 600 స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నాయని అధికారులు సీఎంకు వివరించారు. 15న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. ఇదే రోజు నుంచి సిగ్నేచర్ స్టోర్లు, ఫ్లిప్‌కార్ట్‌లో 'స్వయం ఏపీ' బ్రాండ్‌తో డ్వాక్రా ఉత్పత్తుల అమ్మకాలను ప్రారంభిస్తున్నట్లు వివరించారు. దేశవ్యాప్తంగా మహిళా పారిశ్రామికవేత్తలు, మహిళా ఎంపీలనుఈ కార్యక్రమానికి ఆహ్వానించాలని సీఎం ఆదేశించారు. మహిళా సాధికారతకు వేదికగా సరస్ మేళాను విజయవంతం చేయాలని స్పష్టం చేశారు.

**మహిళలకు 4,800 కోట్ల రుణాలు**

ఐదు లక్షల మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఐదు అంశాల ఆధారంగా కార్యాచరణ రూపొందించినట్లు అధికారులు తెలిపారు. మార్కెట్ అనుసంధానం, ఆర్థిక వనరులు, శిక్షణ, నాణ్యత ప్రమాణాలతో పాటు వ్యాపార అవకాశాల గుర్తింపుపై దృష్టి పెట్టామన్నారు. మహిళలకు 68,585 కోట్ల రుణాలతో ఆర్థిక మద్దతు అందించే ప్రణాళికను అధికారులు వివరించారు. కెపాసిటీ బిల్డింగ్, వ్యాపార నిర్వహణపై ప్రముఖ సంస్థలతో శిక్షణ ఇప్పిస్తామన్నారు. 60కి పైగా సంస్థల భాగస్వామ్యంతో సమగ్ర పారిశ్రామిక ప్రణాళిక రూపొందించామన్నారు. ఇప్పటికే విజయవంతమైన మహిళా వ్యాపారులను కొత్తగా వ్యాపారంలోకి వచ్చే వారికి మెంటర్లుగా అనుసంధానం చేస్తామన్నారు. జిల్లా స్థాయిలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి ఔత్సాహిక మహిళలను గుర్తించనున్నట్లు తెలిపారు. ఐఐఎం విశాఖపట్నం, సెంచూరియన్ యూనివర్సిటీ వంటి సంస్థల సహకారంతో మెంటార్‌షిప్, మార్కెట్, రుణాలు, వనరులు, వ్యాపార నైపుణ్యాలను అనుసంధానం చేస్తున్నామన్నారు. స్త్రీనిధి ద్వారా ఇప్పటికే 4.73 లక్షల మంది మహిళలకు 4,800 కోట్ల రుణాలు అందించినట్లు అధికారులు తెలిపారు. బ్యాంక్ లింకేజీలోనూ స్వయం సహాయక సంఘాలు ముందంజలో ఉన్నాయని వెల్లడించారు.రాష్ట్రంలో కోటికి పైగా ఉన్న స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థికంగా బలపడితే కోటి కుటుంబాలకు పైగా ప్రయోజనం కలుగుతుందని సీఎం అన్నారు. వ్యాపారంలో విజయం సాధించిన మహిళలకు గుర్తింపు వచ్చేలా ప్రోత్సాహం కల్పించాలని సూచించారు.

## అమరావతికి 17 ఇంటర్ ఛేంజ్ లు



**నెల్లూరు :** అమరావతి చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మిస్తున్న విషయం తెలిసిందే. అయితే నగరం భవిష్యత్తును ముందుగానే గురించి ఏకంగా 17 చోట్ల ఇంటర్ చేంజ్ లు ఏర్పాటు చేస్తున్నారు. మొత్తంగా 189.93 కిలోమీటర్ల మేర ఆరు వరసలతో ఈ రోడ్డు నిర్మిస్తున్నారు. మొత్తంగా యాక్సిస్ కంట్రోల్ ఓ ఆర్ ఆర్ లోకి వాహనాలు ప్రవేశించాలి అంటే. . అందులో నుంచి బయటికి రావాలంటే సరే ఇంటర్ చేంజ్ ల వద్ద మాత్రమే అవకాశం ఉంటుంది. ఔటర్ రింగ్ రోడ్డు 6 జాతీయ రహదారులను క్రాస్ చేస్తుంది. వీటిలో 8 చోట్ల డబుల్ ట్రంపెట్ ఇంటర్ చేంజ్ లు నిర్మిస్తున్నారు. రాష్ట్ర.. జిల్లా రోడ్లను క్రాస్ చేసే ప్రాంతాలలో సింగిల్ ఇంటర్ చేంజ్.. 8 రోటరీ ఇంటర్ చేంజ్ లు నిర్మించబోతున్నారు.గతంలో 19 ప్రాంతాలలో ఇంటర్ చేంజ్ లు నిర్మించాలని అనుకున్నారు. ప్రాజెక్టు ఖర్చు మొత్తం 38,450 కోట్లు ఉండడంతో.. దీనిని తగ్గించాలని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారుల నుంచి ఆదేశాలు రావడంతో.. మళ్లీ మార్పులు చేశారు.. ఔటర్ రింగ్ రోడ్డు లోపల వైపు మాత్రమే సర్వీస్ రోడ్లు నిర్మిస్తారు. బయటి వైపు సర్వీస్ రోడ్ల ప్రతిపాదనను పూర్తిగా తొలగించినట్లు అధికారులు చెబుతున్నారు అలాగే ఔటర్ రింగ్ రోడ్ లో తెనాలి సమీప నుంచి చెన్నై, కోల్కతా హైవేలో కాజా వరకు దాదాపు 17.5 కిలోమీటర్ల మేర ఆరు వరుసలలో అనుసంధాన రహదారి నిర్మాణాన్ని కూడా పక్కన పెట్టారు. ఫలితంగా రెండు ఇంటర్ చేంజ్ లు తొలగిస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు. దీనివల్ల ఇంటర్ చేంజ్ ల సంఖ్య 17 కు తగ్గింది. మొత్తానికి ప్రాజెక్టు ఖర్చు కూడా 30, 491 కోట్లకు పరిమితమైంది.

## జగన్ ఓర్వ లేక పోతున్నారు..!!

**-మొదటిపేజీ తరువాయి**

సమావేశానుద్దేశించి ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో పేదలు, కార్మికులకు రూ.5లకే రుచికరమైన, నాణ్యమైన భోజనం, అల్పాహారం అందించాలన్న లక్ష్యంతో 2018లో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశారన్నారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, సాయంత్రం రుచికరమైన భోజనాన్ని అందిస్తున్నారన్నారు. సీఎం చంద్రబాబు పేదల కడుపు నింపితే, తరవాత వచ్చిన జగన్ వారి పొట్ట కొట్టారన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వైసీపీ రంగులు, ప్రభుత్వ పథకాలకు తన పేరు,శతన తండ్రి పేరు పెట్టుకున్న జగన్... అన్న క్యాంటీన్లకు కూడా తనకు నచ్చిన పేరు పెట్టుకొని నడిపించాల్సిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లు ప్రారంభించిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 269 అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశారన్నారు. వాటి ద్వారా కోట్లాది మంది రూ.5లకే తమ కడుపు నింపుకుంటున్నారన్నారు.

**సొంత నిధులతో పేదల కడుపు నింపుతున్నా...**

2019 తరువాత అధికారంలోకి వచ్చిన జగన్ అన్న క్యాంటీన్లు నిలిపివేయడంతో పేదలు తీవ్ర ఇబ్బందుల పాలయ్యారని మంత్రి సవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాడు ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు సూచనల మేరకు పెనుకొండ పట్టణం లో అన్న క్యాంటీన్ ను ఏర్పాటు చేశామన్నారు. అప్పటి వైసీపీ ప్రభుత్వం ఆ అన్న క్యాంటీన్ ను అడ్డుకోవాలని కుట్ర పన్నిందన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా పెనుకొండలో అన్న క్యాంటీన్ మూయలేదన్నారు. రోజుకు 400 మంది చొప్పున వెయ్యి రోజుల పాటు అన్న క్యాంటీన్ ను నిర్వహించానన్నారు. ఇప్పుడు గోరంట్లలో పేదలకు కడుపు నింపాలన్న ఉద్దేశంతో సొంత నిధులతో అన్న క్యాంటీన్ ను ప్రారంభిస్తున్నట్లు మంత్రి సవిత తెలిపారు.

**తీరు మార్చుకోకుంటే ఖబడ్దార్ జగన్**

సూపర్ సిక్స్ సహా ఇతర సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం జోడు గుర్రాల్లా పరుగులు పెట్టిస్తోందని మంత్రి సవిత తెలిపారు. ముఖ్యంగా రాయలసీమను అన్ని రంగాల్లో ముందు నిలిపేలా పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిపై జగన్ గాని, గొడ్డలి పార్టీ నాయకులు గాని చర్చకు రావాలని సవాల్ విసిరారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా, అభివృద్ధిని అడ్డుకున్నా చూస్తూ ఊరుకోబోమని ఖబడ్దార్ అని హెచ్చరించారు. సరైన సమయంలో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ జగన్, గొడ్డలి పార్టీ నాయకుల సంగతి తేలుస్తారని స్పష్టం చేశారు. సొంత పార్టీ కార్యకర్తలను, నాయకులను పొట్టనపెట్టుకున్న పార్టీ గొడ్డలి పార్టీ సంస్కృతి అని మంత్రి సవిత మండిపడ్డారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ, పెనుకొండ అన్నపూర్ణగా మంత్రి సవిత పేరుగాంచారని కొనియాడారు. అంతకుముందు అన్న క్యాంటీన్ ప్రారంభానికి విచ్చేసిన మంత్రి సవితకు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు కూటమి నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. గోరంట్ల బస్టాండ్ నుంచి అన్న క్యాంటీన్ వరకూ సాగిన రెండు కిలోమీటర్ల ర్యాలీలో మంత్రి సవితకు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు గజ మాలలతో బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ, పలువురు డైరెక్టర్లు, అధిక సంఖ్యలో కూటమి నాయకులు కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## స్థానిక సమరానికి కూటమి సిద్ధం

**-మొదటిపేజీ తరువాయి**

చంద్రబాబు పవన్ కల్యాణ్ వాహనం వరకూ వెళ్లి వీడ్కోలు పలికారు. పవన్‌కు అల్పాహార విందు ఇచ్చిన చంద్రబాబు దాదాపు 2 గంటల పాటు వివిధ అంశాలు చర్చించారు.

ఇప్పటికే జిల్లా, నియోజకవర్గ స్థాయిల్లో టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు పలుదఫాలుగా సమావేశమై సమన్వయంపై చర్చించారు. ఆ చర్చలను రాష్ట్రస్థాయి నిర్ణయాల దిశగా తీసుకెళ్లడంపైనే చంద్రబాబు–పవన్ ప్రధానంగా దృష్టి సారించినట్లు సమాచారం. స్థానిక సంస్థల్లో ఎవరు ఎక్కడ పోటీ చేయాలన్న అంశంతో పాటు సీట్ల సర్దుబాటు, కూటమి బలాబలాలు, క్షేత్రస్థాయి సమన్వయంపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. బీసీ రిజర్వేషన్లపై న్యాయపరమైన పరిణామాలు కూడా సమావేశంలో చర్చకు వచ్చినట్లు సమాచారం. 34 శాతం బీసీ రిజర్వేషన్లపై ఏపీ హైకోర్టు తీర్పును రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. అక్టోబర్ 9న సుప్రీంకోర్టులో తదుపరి విచారణ జరగనుంది. దీంతో రిజర్వేషన్ల తుది రూపు స్థానిక ఎన్నికల సీట్ల కసరత్తుపైనా ప్రభావం చూపే అంశంగా అధినేత ల భేటీ మారింది. జనసేన ఆశిస్తున్న స్థానాలపై ఇద్దరి అధినేతల మధ్య కీలక చర్చ జరిగినట్లు రెండు పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇటీవల సమన్వయ కమిటీ సమావేశంలో పవన్‌కల్యాణ్ ఆశిస్తున్న స్థానాల జాబితాను త్వరలో ఖరారు చేసి అందిస్తామని జనసేన నేతలు చెప్పినశేదున తాజా భేటీలో ఆ జాబితా చంద్రబాబుకు అందించి ఉండవచ్చని నేతలు భావిస్తున్నారు. అయితే రిజర్వేషన్లు ఇంకా ఖరారు కానందున తుది సీట్ల కేటాయింపుపై నిర్ణయం వాటి ప్రక్రియ పూర్తయ్యాకే తీసుకునే అవకాశం ఉంది. పవన్‌కల్యాణ్‌తో భేటీ అనంతరం చంద్రబాబు టీడీపీ సమన్వయ కమిటీ నేతలు పల్లా శ్రీనివాసరావు, నిమ్మల రామానాయుడు ఇతర నేతలతో సమావేశమయ్యారు. నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో జరిగిన సమావేశాల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో మూడు పార్టీల మధ్య జరిగిన చర్చల సారాంశాన్ని నేతలు చంద్రబాబుకు వివరించారు. మున్సిపల్ సీట్ల పంపకంపైనా మూడు పార్టీల మధ్య భిన్నమైన ప్రతిపాదనలు తెరపైకి వచ్చినట్లు సమాచారం. జనసేన ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాల్లో మున్సిపల్ చైర్మన్ పదవితో పాటు 50 శాతం కార్పొరేటర్ స్థానాలు ఇవ్వాలన్నది జనసేన ప్రతిపాదనగా నేతలు చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ సమన్వయంతో పనిచేస్తే స్థానిక పాలనలో సమన్వయం మరింత సులభమవుతుందన్నది జనసేన వాదనగా వివరించారు. బీజేపీ ఆలోచన మరోలా ఉందని నేతలు వివరించినట్లు సమాచారం. బీజేపీ ఎమ్మెల్యే ఉన్నచోట ఆ పార్టీకి నాయకత్వం ఇప్పటికే ఉన్నందున అలాంటి చోట కాకుండా ఇతర ప్రాంతాల్లో చైర్మన్, కార్పొరేటర్ స్థానాలు కేటాయిస్తే స్థానికంగా పార్టీ నాయకత్వాన్ని విస్తరించుకునే అవకాశం ఉంటుందన్నది బీజేపీ ప్రతిపాదనగా వివరించారు. దీంతో స్థానిక ఎన్నికల్లో కూటమి సీట్ల పంపకం కేవలం లెక్కల వ్యవహారం కాకుండా మూడు పార్టీల భవిష్యత్ స్థానిక రాజకీయ విస్తరణకు సంబంధించిన అంశంగానూ మారింది.

ఇవాళ, రేపు రాష్ట్రస్థాయి సమన్వయ సమావేశాలు నిర్వహించుకునేందుకు కూటమి నేతలు సిద్ధమయ్యారు. రిజర్వేషన్లు ఖరారైన తర్వాత అభ్యర్థుల ఎంపిక, సీట్ల పంపకం, పోటీ చేసే స్థానాలపై తుది నిర్ణయం తీసుకునేలా కసరత్తు సాగుతోంది. స్థానిక ఎన్నికల్లో గత సార్వత్రిక ఎన్నికల కంటే మెరుగైన ఓట్ల శాతం సాధించేలా పని చేయాలని చంద్రబాబు కూటమి నేతలకు దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో మూడు పార్టీల నాయకులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని అంతర్గత విభేదాలకు తావులేకుండా అన్ని స్థానాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించేలా పని చేయాలని స్పష్టం చేశారు. మొత్తంగా బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు పరిణామాలు, మూడు పార్టీల మధ్య స్థానాల సర్దుబాటు, క్షేత్రస్థాయి సమన్వయం వంటి మూడు అంశాల చుట్టూనే కూటమి స్థానిక ఎన్నికల వ్యూహం తిరుగుతోంది.

## ప్రకృతితో ప్రజలకు మంచి ఆరోగ్యం

**-మొదటిపేజీ తరువాయి**

మారేడుమిల్లి వరకు, బాపట్ల తీర ప్రాంతం నుంచి కోటప్పకొండ వరకు అన్ని ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. వెలిగోడు జంగిల్ సఫారీ, మారేడుమిల్లి ట్రెక్కింగ్, ఆరోమా కెనోపీ వాక్ వంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా గిరిజనుల జీవన విధానంలో మార్పులు వస్తాయనే సత్సంకల్పంతో పని చేస్తున్నట్లు చెప్పారు. "ప్రకృతి మనకు ఇచ్చిన అటవీ సంపదను కాపాడుకోవాలి. రాష్ట్రంలో 25 నగర వనాలు ఇప్పటి వరకూ ఏర్పాటు చేశాం. ప్రజలకు ప్రకృతిని మరింత చేరువ చేసి మంచి ఆరోగ్యాన్ని అందిస్తాం. 6 నగర వనాలను రూ.13 కోట్లతో అభివృద్ధి చేశాం" ప్రజలను ప్రకృతికి మరింత చేరువ చేయడంతోపాటు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడంలో నగరవనాలు కీలకంగా నిలుస్తాయని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. నగరవనాల్లో వాకింగ్, సైక్లింగ్ ట్రాక్‌లు, పిల్లల ఆట స్థలాలు, జిమ్ పరికరాలు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ప్రకృతికి దగ్గరయితే ఆరోగ్యం కూడా దగ్గరవుతుందన్నారు. వెలిగోడు జంగిల్ సఫారీ, మారేడుమిల్లి ట్రెక్కింగ్, ఆరోమా కనోపీ వాక్ గురించి వివరించారు. దీనివల్ల గిరిజనుల జీవన విధానంలో మంచి మార్పులు వస్తాయనే సత్సంకల్పంతో పని చేస్తున్నట్లు చెప్పారు.

పుస్తకాలు ఆవిష్కరణ: అటవీశాఖ రూపొందించిన 'వైల్డ్ ఆర్నమెంటల్ ప్లాంట్స్ ఆఫ్ ద నల్లమల ఫారెస్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్', 'ట్రీ ట్రాన్స్‌లోకేషన్ మాన్యువల్' పుస్తకాలను పవన్ ఆవిష్కరించారు. అటవీ, పర్యావరణ శాఖకు వచ్చిన స్వచ్ఛ అవార్డులను అధికారులు పవన్?కు అందజేశారు. ఏపీ అటవీ అభివృద్ధి సంస్థకు 'ఈకోలిప్టస్ పల్ప్‌వుడ్ ప్లాంటేషన్' విభాగంలో లభించిన ప్రమాణ్ సర్టిఫికెట్‌ను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేతుల మీదుగా అటవీశాఖ అధికారులు అందుకున్నారు. ప్రకృతిని భావితరాలకు బహుమతిగా అందించేందుకు ప్రజలు కూడా తమవంతు సహకరించాలని పవన్ కోరారు.

## వైసీపీని వీడి టీడీపీలో చేరిన
## 150 ముస్లిం మైనార్టీ కుటుంబాలు.....

**ముస్లింలకు కండవాలు కప్పి ఆహ్వానించిన కదిరి ఎమ్మెల్యే కందికుంట ...**




**కదిరి, నంబులపూలకుంట, అక్టోబర్ 6 తెలుగు స్వరం (బ్యూరో)** కదిరి పట్టణంలో తెలుగుదేశం పార్టీకి రోజురోజుకూ ప్రజాదరణ పెరుగుతోందని, అన్ని వర్గాల ప్రజలు టీడీపీతో కలిసి ముందుకు వస్తున్నారని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. కదిరి పట్టణంలోని గర్ల్స్ హైస్కూల్ ప్రాంగణంలో మంగళవారం 23వ వార్డుకు చెందిన 150 ముస్లిం మైనార్టీ కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. 23వ వార్డు టీడీపీ నాయకులు ముబారక్, ఇర్ఫాన్ గారి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో ముస్లిం మైనార్టీ కుటుంబాలు ఎమ్మెల్యే శ్రీ కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో టీడీపీ తీర్థంపుచ్చు కున్నారు.సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరినీ ఆత్మీయంగా పలకరించి, పార్టీ కండువాలు కప్పి సాదరంగా తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. కొత్తగా పార్టీలో చేరిన కుటుంబాలకు అండగా ఉంటామని, టీడీపీ కుటుంబంలో వారికి సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ, కదిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని ముఖ్యంగా యువత, మహిళలు, మైనార్టీలు సహా అన్ని వర్గాల ప్రజలు టీడీపీతో కలిసి ముందుకు రావడం సంతోషంగా ఉందని అన్నారు. మైనార్టీల అభివృద్ధి, సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రతి వర్గానికి సముచిత గౌరవం, అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.150 ముస్లిం మైనార్టీ కుటుంబాల చేరికతో 23వ వార్డులో టీడీపీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మైనార్టీ సోదరులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈనెల 11న కదిరిలో జరిగే జిల్లా సదస్సును
## జయప్రదం చేయండి .....



**నంబులపూలకుంట, అక్టోబర్ 6 తెలుగు స్వరం (బ్యూరో)** ఈనెల కదిరి పట్టణంలో నిర్వహించబోయే జిల్లా సదస్సును జయప్రదం చేయాలని బి కే యం యు సత్య సాయి జిల్లా ఉప కార్యదర్శి రమణ పిలుపునిచ్చారు. మంగళవారం నంబుల పూలకుంట బస్ షెల్టర్ వద్ద ప్రజా సమస్యలు, రైతు సమస్యల పైన సదస్సులో ప్రధాన డిమాండ్లపై కరపత్రాలు ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ( బీ కే ఎం యు) ఆధ్వర్యంలో ఈనెల 11న ఆదివారం ఉదయం 10 గంటలకు కదిరి ఎన్జీవో హోం హాల్ నందు జరిగే జిల్లా సదస్సును జయప్రదం చేయాలని బి కే యంయు జిల్లా ఉప కార్యదర్శి రమణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కామ్రేడ్ సిహెచ్ కోటేశ్వరరావు రాష్ట్ర అధ్యక్షులు వ్యవసాయ కార్మిక సంఘం, కామ్రేడ్ మీసాల వేమయ్య యాదవ్ సిపిఐ జిల్లా కార్యదర్శి, కామ్రేడ్ ఆవుల శేఖర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, కామ్రేడ్ బి కేశవరెడ్డి రాష్ట్ర కార్యదర్శి వ్యవసాయ కార్మిక సంఘం హాజరవుతారని తెలిపారు.ఈ మేరకు మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణంలో పార్టీ నాయకులతో కలిసి కరపత్రాలు విడుదల చేశారు. పేదల సాగులో ఉన్న ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వాలని, ఇల్లు లేని నిరుపేదలకు మూడు సెంట్లు కేటాయించి ఇంటి పట్టాలు ఇవ్వాలని, పేదలకు అన్యాయం చేసే అసైన్డ్ భూముల భూబద లాయింపు చట్ట సవరణను రద్దు చేయాలని, అది కూడా దళితులు గిరిజనులు బడుగు బలహీన వర్గాల పేదలకు శాశ్వత జీవన భృతి కుటుంబ ఆర్థిక పరిస్థితులు మెరుగుదల కోసం అన్ని రకాల ప్రభుత్వ భూములు అటవీ ఫారెస్ట్ భూములను వారికి ఇచ్చి రెవెన్యూ హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తూ జరిగే జిల్లా సదస్సును ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సూర్యనారాయణ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి రాజారెడ్డి, మాజీ కార్యదర్శి, సీనియర్ నాయకులు గంగులప్పా తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

**ఎంపీ అల్లుడు శశిభూషణ్ పటేల్ కు వినతిపత్రం అందజేత**



**పెనుకొండ అక్టోబర్ 6 తెలుగు స్వరం:** ఆశా వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయడంతో పాటు వారిని పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం, అన్ని రకాల సెలవులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (జ×ఖ) శ్రీ సత్యసాయి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు హిందూపురం ఎంపీ బి.కె. పార్థసారథికి వినతిపత్రం అందజేశారు. పెనుకొండ మడకశిర రోడ్డులోని ఎంపీ కార్యాలయానికి చేరుకున్న ఆశా వర్కర్లు తమ సమస్యలను వివరించేందుకు ఎంపీని కలిసేందుకు వెళ్లారు. అయితే ఆయన అందుబాటులో లేకపోవడంతో ఆయన అల్లుడు శశిభూషణ్ పటేల్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఆశా వర్కర్ల సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వం ద్వారా తమ డిమాండ్ల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, సమాన వేతనం, సెలవులు తదితర సమస్యలను పరిష్కరించి ఆశా వర్కర్లకు న్యాయం చేయాలని యూనియన్ నాయకులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కందికుంట ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు ఘనంగా సామూహిక సీమంతం.....

గర్భని మహిళలకు తెలుగు సాంప్రదాయ ఆత్మగౌరాన్ని చాటుదాం ఎంపీ బీకే పార్థసారథి....





**కదిరి, నంబులపూలకుంట, అక్టోబర్ 6 తెలుగు స్వరం (బ్యూరో)** కదిరి పట్టణంలో బాలికల కళాశాలలో మంగళవారం గర్భిణీ స్త్రీలకు సీమంతం కార్యక్రమం కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ చొరవతో ఘనంగా నిర్వహించారు. 9వ రాష్ట్రీయ పోషణ మాసం2026, అంగన్వాడీ ఉత్సవాల్లో భాగంగా కదిరి నియోజకవర్గంలో గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతం కార్యక్రమాన్ని కదిరి నియోజకవర్గ శ్రీకారం చుట్టి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమానికి హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారథి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే , ఎంపీచేతుల మీదుగా గర్భిణీ స్త్రీలకు సాంప్రదాయబద్ధంగా సామూహిక సీమంతం నిర్వహించి, పసుపు, కుంకుమ, చీరలు, గాజులను అందజేశారు. గర్భిణీ స్త్రీలను ఆప్యాయంగా పలకరిస్తూ, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కదిరి నియోజకవర్గంలో సామూహిక సీమంతం కార్యక్రమాన్ని మూడోసారి ఘనంగా నిర్వహించడం సంతోష్ దగ్గ విషయం. గర్భిణీ స్త్రీలకు మన సాంప్రదాయంలో ఉన్న గౌరవాన్ని చాటుతూ, వారిలో ఆనందాన్ని నింపేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడీ సిబ్బందికి ఘన సన్మానం సందర్భంగా అంగన్వాడీ సిబ్బందిని ఘనంగా సత్కరించి సన్మానించారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారుల పోషణ, ఆరోగ్యం విషయంలో అంగన్వాడీ సిబ్బంది అందిస్తున్న సేవలను అభినందించారు.ఆడ పడుచుల సౌకర్యాలకు ప్రత్యేక ఏర్పాట్లు కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరైన ఆడపడుచులకు ఎండ తీవ్రత ఇబ్బంది కలగకుండా ఎమ్మెల్యే శ్రీ కందికుంట వెంకటప్రసాద్ ప్రత్యేకంగా జర్మన్ టెంట్లు ఏర్పాటు చేశారు. ఎటువంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు తదితర సౌకర్యాలను అందుబాటులో ఉంచారు. అంతేకాకుండా కార్యక్రమానికి హాజరైన ఆడపడుచులు, అతిథులు, అంగన్వాడీ సిబ్బంది కోసం అత్యంత రుచికరమైన బంతి భోజనాలను ప్రత్యేకంగా వండించి ఏర్పాటు చేశారు.సాంప్ర దాయం, ఆత్మీయత, పోషణ అవగాహన, మహిళల పట్ల గౌరవాన్ని చాటేలా నిర్వహించిన ఈ సామూహిక సీమంతం కార్యక్రమం కదిరి నియోజకవర్గంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## ఘనంగా శ్రీరామ రెడ్డి 121వ జయంతి మహోత్సవ కార్యక్రమం.

ముఖ్యఅతిథిగా ఎస్కే యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ ఎన్.వి.ఆర్. జ్యోతి కుమార్.
విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతులు అందజేశారు.





**అమరాపురం అక్టోబర్ 6 తెలుగు స్వరం,** నీలకంఠాపురం స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ పార్లమెంట్ సభ్యులు ఎన్. శ్రీరామరెడ్డి 121వ జయంతి మహోత్సవం సందర్భంగా మంగళవారం మడకశిర మండల పరిధిలోని నీలకంఠాపురం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,లో ఎన్. శ్రీరామరెడ్డి 121వ జయంతి మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథి గా శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఎన్.వి.ఆర్. జ్యోతి కుమార్ వైస్ ఛాన్సర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వైస్ ఛాన్సర్ .జ్యోతి కుమార్ మాట్లాడు తూ శ్రీరామ రెడ్డి అడుగు జా డ లో విద్యార్థుల నడవాలి అని అలాగే గ్రామానికి అయన చేసిన సేవలు కొనియాడారు. అలాగే కార్యక్రమం అనంతరం మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా 72 ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు 72 మందికి 80 వేలు ప్రోత్సాహక బహుమతుల ప్రదానం.చేసారు.. నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో నీలకంఠాపురం జడ్పీహెచ్ హై స్కూల్ విజేతగా నిలిచారు. అలాగే ఉమ్మడి పెనుగొండ డివిజన్ స్థాయిలో ఉపాధ్యాయులకు నిర్వహించిన క్రికెట్ పోటీల్లో మడకశిర ఉపాధ్యాయుల జట్టు విజేతగా నిలిచారు. మడకశిర తాలూకా స్థాయిలో ఉన్నత పాఠశాలల విద్యార్థులకు, మరియు ఉపాధ్యాయులకు, గ్రామస్తులకు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఇతర క్రీడా పోటీల్లో విజేతలకు 64 వేలు నగదు బహుమతుల ప్రదానం చేసారు.. గంగులవాయిపాళ్యం, గోవిందాపురం, పంచాయతీలలోని ఉత్తమ రైతులకు,ప్రోత్సాహక బహుమతుల ప్రదానం. ఈ కార్యక్రమానికి శ్రీరామ్ రెడ్డి కుటుంబ సభ్యులు సి డబ్ల్యూ సి సభ్యులు రఘువీరారెడ్డి క్రీడాభిమానులు, గ్రామస్తులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తెలియచేసిన డిప్యూటీ డిఇఓ. విధులు సక్రమంగా నిర్వహించాలి.



**అమరాపురం అక్టోబర్ 6 తెలుగు స్వరం,** మండల పరిధిలోని ఆలదపల్లి ప్రాథమిక పాఠశాలను, మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పెనుకొండ డిప్యూటీ డిఈఓ జాన్ రెడ్డప్ప మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ రికార్డులను పరిశీలన చేశారు. ఉన్నత పాఠశాలలో బోధిస్తున్నటువంటి ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ సందర్భంగా గత ఏడాది పదవ తరగతి ఉత్తీర్ణత శాతాన్ని ప్రధానోపాధ్యాయుడు రవీంద్రను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా జిల్లా కలెక్టర్ మరియు డీఈఓ ఆదేశాల మేరకు ఉన్నత పాఠశాలకు స్థలాన్ని విరాళంగా అందజేసిన బావాజీ లక్ష్మణ్ దాస్ పేరును పెట్టడానికి గతంలోని రికార్డులను పరిశీలనకు విచ్చేసినట్లు ఆయన తెలిపారు. మండలంలోని కొన్ని పాఠశాలలో విధుల పట్ల ఉపాధ్యాయులు సమయానికి పాఠశాలకు వెళ్లి రిజిస్టర్లలో సంతకాలు పెట్టి, బయటికి వెళ్లి పోతున్నారని, విధులు నిర్వహించడం లేని డిప్యూటీ డిఇఓ దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. దాంతో ఉపాధ్యాయులు విధులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు.ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని ముఖ్యంగా మిషన్ మార్చ్ కార్యక్రమం పై దృష్టి సారించాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. పాఠశాల వేళలు ముగిసిన తర్వాత పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు తరగతులు నిర్వహించి ప్రతిరోజు కూడా స్లిప్ టెస్ట్ నిర్వహించాలని, ఆయా సబ్జెక్టుకు సంబంధించిన ఉపాధ్యాయులను మాత్రమే ఆ సమయాలకు నియమించాలని, ప్రణాళిక బద్ధంగా సబ్జెక్టుల వారిగా పాఠ్యాంశ ప్రణాళికల వారీగా రోజువారి స్లిప్ టెస్ట్ నిర్వహించి పూర్తిగా వెనకబడిన విద్యార్థిని విద్యార్థులను కూడా ఉత్తీర్ణత సాధించడానికి ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృషి చేయాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. ఇదే సమయంలో 1952 సంవత్సరంలో శ్రీ బాలాజీ లక్ష్మణ్ దాస్ ఉన్నత పాఠశాలగా ఆరోజు దాతలు ముందుకు వచ్చి 9 ఎకరాల 50 సెంట్లు స్థలాన్ని దానంగా ఇవ్వడం జరిగిందని. స్థల దాతలు రవిచంద్ర మాట్లాడుతూ 2004వ సంవత్సరం వరకు శ్రీ బాలాజీ లక్ష్మణ దాస్ ఉన్నత పాఠశాల గా ఉన్న పేరును 25వ సంవత్సరం నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గా పేరును లిఖించారని, మన తాత పేరు మీద ఉన్న పాఠశాల పేరును యాతాతంగా కొనసాగించాలని డీఈఓకు, డిప్యూటీ డిఇఓకు, అదేవిధంగా రీజనల్ జాయింట్ డైరెక్టర్ గారికి కూడా మనం వినతి పత్రాల సమర్పించి మన తాత పేరు మీద ఉన్న ఉన్నత పాఠశాల పేరును వ్యతాతంగా కొనసాగించాలని ఆర్జేడి గారికి వినతి పత్రాన్ని సమర్పించామని, ప్రజా ప్రతినిధులు అధికారులు ఈ విషయంలో ఉన్నత పాఠశాల పేరును తుంచివేసి తుంగలో తొక్కి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగా పేరును కొనసాగించడం ఎంతవరకు సమంజసమని, శ్రీ బాబాజీ లక్ష్మణ దాస్ మనవడు రవిచంద్ర డిప్యూటీ డిఇఓ ని జాన్ రెడ్డప్పను ప్రశ్నించారు. ఆయన మాట్లాడుతూ ఇదే విషయాన్ని ప్రధానోపాధ్యాయులకు డిప్యూటీ డిఇఓ దృష్టికి జిల్లా పరిషత్ కార్యాలయంలో తమ పత్రాలను పరిశీలన చేసి శ్రీ బాలాజీ లక్ష్మణ దాస్ ఉన్నత పాఠశాల పేరుగా యథాతకంగా కొనసాగడానికి మేము కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయనకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొట్టమొదటిసారిగా పాఠశాలకు డిప్యూటీ డీఈవో విచ్చేయడంతో పాఠశాల ఉపాధ్యాయ బృందం పూలమాల శాలువాలతో సత్కారం చేశారు. త్వరలో ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ అనుమతులు ఫీజుల గురించి పరిశీలన చేస్తానని డిప్యూటీ డి ఈ ఓ తెలిపారు.

## మడకశిర మున్సిపల్ ఎన్నికలపై వైఎస్ఆర్సిపి విస్తృత స్థాయి సమావేశం.

**నాయకులకు ఐడి కార్డుల పంపిణీ.**



**అమరాపురం అక్టోబర్ 6 తెలుగు స్వరం:** మడకశిర పట్టణం లోని 7 వ వార్డ్ నుంచి 11 వ వార్డ్ వరకు వద్రపాలెంలో మంగళవారం వైఎస్ఆర్సిపి విస్తృత స్థాయి సమావేశం మరియు ఐడి కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మడకశిర నియోజకవర్గం సమన్వయకర్త ఈరలక్కప్పగారు, సి ఈ సి సభ్యులు మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ఎస్ ఇ సి సభ్యులు వైసి.గోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నగర పంచాయతీ పరిధిలోని వైఎస్ఆర్సిపి నాయకులకు ఐడి కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, ప్రతి వార్డు స్థాయిలో పార్టీ కార్యక్రమాలను మరింత సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని, నాయకులు, కార్యకర్తలు పరస్పర సహకారంతో ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు,అలాగే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి రామిరెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఓంకుమార్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి తిప్పే స్వామి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి, వైఎస్ఆర్సీపీ నాయకులు బేఖరి నాగరాజు, జిల్లా సోషల్ మీడియా ఉపాధ్యక్షులు నగేష్, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నరసింహ, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి రంగనాథ్, పట్టణ ఉపాధ్యక్షులు గోపి,మాజీ కౌన్సిలర్ల సిద్దప్ప, నియోజకవర్గ పబ్లిసిటీ విభాగం అధ్యక్షులు సికిందర్, పట్టణ బూత్ మేనేజర్ రవీంద్రారెడ్డి, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు ధను,పట్టణ పబ్లిసిటీ అధ్యక్షులు రఘునందన్, పట్టణ ప్రధాన కార్యదర్శులు సురంగాల నాగరాజు,బాలకృష్ణారెడ్డి, నాగభూషణ రెడ్డి, పట్టణ మున్సిపల్ వింగ్ అధ్యక్షులు హరిష్, సోషల్ మీడియా టౌన్ కన్వీనర్ నవీన్, మరియు నాయకులు వద్రపాలెం శ్రీనివాసులు,మాజీ డీలర్లు చిపులేటి చంద్ర, డెకరేషన్ రమేష్, నరసింహులు, బి ఎల్ ఏ లు రాజారెడ్డి, మంజునాథ్, ప్రసాద్, రమేష్, కృష్ణారెడ్డి, నవీన్, చంద్రశేఖర్ స్వామి, నరసింహ స్వామి, చౌటిపల్లి నాగరాజు, హనుమంతరెడ్డి, అంజి, యుగంధర్, శివలింగ, వరలక్ష్మి, మమత, నాగమణి, సబిహా, తదితర పట్టణ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బ్రాహ్మణపల్లిలో ఘనంగా పోషణ వారోత్సవాలు

అంగన్వాడీ సింబందికి ఘన సన్మానం



**సోమందేపల్లి అక్టోబర్ 6 తెలుగు స్వరం:** సోమందేపల్లి మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో 1, 2, 3 అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో మంగళవారం పోషణ వారోత్సవాల ను నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. గ్రామ టీడీపీ అధ్యక్షుడు ఇర్ఫాన్‌ఖాన్ మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు ప్రతిరోజూ సమతుల్యమైన పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. చిన్నారుల ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో అవసరమని, అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్యం, పోషణకు సంబంధించి చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. అనంతరం అంగన్వాడీ సిబ్బంది అందిస్తున్న సేవలను గుర్తిస్తూ వారిని సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సురేష్, యానిమేటర్ మహేష్, పాఠశాల ఉపాధ్యాయురాలు రాధిక, గ్రామ కోశాధికారి అంజలి, గ్రామ సంఘం నాయకురాలు శ్రీదేవి, ఏఎన్ఎం చందు, ఎంఎల్‌హెచ్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినితో సెల్ఫోన్ లో చాటింగ్ చేసిన బయాలజీ ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు సస్పెండ్..

**ఉపాధ్యాయుడు విద్యార్థిని తో సెల్ఫోన్లో ఛాటింగ్ మాట్లాడిన విషయాలు విచారణలో బట్టబయలు కావడంతోఉపాధ్యాయునికి సస్పెండ్ కాకతప్పులేదు...**

**గాలివీడు, నంబుల పూలకుంట, అక్టోబర్ 6 తెలుగు స్వరం (బ్యూరో)** విద్యార్థినికి పాఠాలు నేర్పే గురువు ఫోన్లో చాటింగ్ చేసి ఫోన్లో మాట్లాడిన సంభాషణ,మాటలు ఆధారంగా ఆ ఉపాధ్యాయుని జిల్లా విద్యాశాఖ అధికారి సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసిన సంఘటన అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం వెలిగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వెలుగు చూసింది. స్థానికుల సమాచారం మేరకు వెలిగల్లు ఉన్నత పాఠశాలలోని బయాలజీ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న వెంకటేశ్వర్లు పదవ తరగతి విద్యార్థిని పట్ల వ్యవహరించిన తీరుపై సస్పెండ్ చేస్తూ డీఈఓ సుబ్రహ్మణ్యం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిసింది. పాఠశాలలో పదో తరగతి విద్యార్థినితో వాట్సాప్ చాటింగ్ చేస్తూ, ఫోన్‌లో మాట్లాడినట్లు వచ్చిన ఫిర్యాదులపై విచారణ అనంతరం విద్యాశాఖ ఈ చర్యలు చేపట్టింది. ఉపాధ్యాయుడిపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో విచారణ జరిపి సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు.

## మహర్షి వాల్మీకి సేవాదళ్ జిల్లా కమిటీ ఎన్నిక



**పుట్టపర్తి అక్టోబర్ 6 తెలుగు స్వరం:** శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో మహర్షి వాల్మీకి సేవాదళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా తలారి చలపతి, యువత అధ్యక్షుడిగా జెన్నే ప్రవీణ్, మహిళా అధ్యక్షురాలిగా బోయ దివ్యశ్రీ, రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా మిట్టపల్లి నాగవేణి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా శ్రీదేవిని ఎన్నుకున్నారు. హిందూపురం నియోజకవర్గ అధ్యక్షుడిగా కగ్గళ్ళు జయకృష్ణ, పెనుకొండ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడిగా బి. నరసింహ, పుట్టపర్తి నియోజకవర్గ యువత అధ్యక్షుడిగా బాలు జగరాజుపల్లి, మహిళా అధ్యక్షురాలిగా సాయి లీల, రొద్దం మండల అధ్యక్షుడిగా బి. నారాయణస్వామి, సోమందేపల్లి మండల అధ్యక్షుడిగా బి. నరసింహమూర్తి, యూత్ అధ్యక్షుడిగా కె. సతీష్‌ను ఎన్నుకున్నారు. జిల్లా కమిటీలో ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులను కూడా ఎంపిక చేశారు.కార్యక్రమంలో మహర్షి వాల్మీకి సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి అక్కులప్ప, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోగటం రవి, రాష్ట్ర యువత అధ్యక్షుడు సోమందేపల్లి దాము వాల్మీకి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## చంద్రగిరిలో చండీ హోమానికి ఎంపీ పార్థసారథికి ఆహ్వానం

**ఎంపీకి ఆహ్వాన పత్రిక అందజేసిన దేవేంద్రస్వామి**



**పెనుకొండ అక్టోబర్ 6 తెలుగు స్వరం:** పెనుకొండ మండలంలోని చంద్రగిరి గ్రామంలో శ్రీగిరి శక్తిపీఠంలో ఈ నెల 11 నుంచి 21వ తేదీ వరకు నిర్వహించనున్న శరన్నవరాత్రుల చండీ హోమానికి హిందూపురం ఎంపీ పార్థసారథిని ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీగిరి శక్తిపీఠం దేవేంద్ర స్వామి మాట్లాడుతూ.. శరన్నవరాత్రుల సందర్భంగా మహేశ్వర దేవికి ప్రత్యేక పూజలు, చండీ హోమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఎంపీని ఆహ్వానించినట్లు పేర్కొన్నారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A5612 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881